# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం | 2 మే 2025 | పేజీలు 8




సర్వే నెం.354 ప్రభుత్వ భూమిని సందర్శించిన హైడ్రా అధికారులతో ఆర్ఐ ఖలీమ్..

- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెం.354 ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు..
- లాల్‌సాబ్ గూడా గ్రామం పరిధిలోని ఈ స్థలం అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమి..
- నేటికీ రెవెన్యూ రికార్డుల్లో ఉన్న సర్వే నెం.354 ప్రభుత్వ భూమి కబ్జా..
- 2001-2002లో అవినీతి అధికారుల చేతివాటంతో పట్టా భూమిగా చేర్చిన వైనం..
- అప్పట్లో ఓ ఆర్డీవో సంబంధిత సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిగా ఉందని విచారణ..
- తప్పుడు అధికారుల పనిగా గుర్తించి రికార్డుల్లో మళ్ళీ ప్రభుత్వ భూమిగా నమోదు.
- 2008 లోనే రాజీవ్ స్వగృహకి కేటాయించి నట్లు రెవెన్యూ రికార్డుల్లో ఆధారాలు..
- గురువారం సర్వే నెంబర్ 354. ప్రభుత్వ భూమిని సందర్శించిన హైడ్రా అధికారులు..

# సర్వే నెం.354 ప్రభుత్వ భూమిని..
# సందర్శించిన "హైడ్రా"

## సంబంధిత ప్రభుత్వ భూమిని 2008 లోనే రాజీవ్ స్వగృహకి కేటాయింపు..



ఒకప్పుడు భూమిలేని నిరుపేదలకు కేటాయించిన అసైనీలు కూడా కాదు..! లావణ్య పట్టాభూమికి లబ్దిదారులు అంతకంటే కాదు..! దౌర్జన్యమే చేశారో, బెదిరించి ఆక్రమించు కున్నారో కానీ..! కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు కబ్జాదారుల కబంద హస్తంలో బందీగా ఉంది.. ప్రభుత్వం కేటాయించక పోయినా..! అవగాహన లేని కొందరు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాదారులు కొన్నేండ్లుగా ప్రభుత్వ భూమిని అనుభవిస్తున్నారు.. రెండేళ్ళకో అధికారి బాధ్యతలు చేపట్టడం, ఆతర్వాత బదిలీపై వెళ్ళడం, ఇదో రొటీన్ ప్రక్రియలో భాగంగానే చూశారు కానీ..! ఏ అధికారి కూడా తమ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను పర్యవేక్షించాలనే బాధ్యత లేకపోవడం బాధాకరం.. రెవెన్యూ అధికారుల అవగాహనా రాహిత్యంగానే పరిగణించవచ్చు.. మరోవైపు ఆదిలోనే చర్యలు తీసుకుని ఉంటే, పరిస్థితి ఇంతవరకు వచ్చేదికాదు.. ఇప్పుడు "ఏకుమేకై కూర్చోవడం అంటే" ఇదేనేమో..! కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లాల్‌సాబ్ గూడా గ్రామంలోని సర్వే నెంబర్ 354 ప్రభుత్వ భూమిని కొన్నేండ్లుగా దర్జాగా అనుభవిస్తూ, పాతుకుపోయిన కబ్జాదారుల కథాకమామీషు.. ఈ నాటి పెన్ పవర్ ప్రత్యేక కథనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 1:**

పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

-2లో


కబ్జాదారుల ఆక్రమణలో సర్వే నెం.354 ప్రభుత్వ భూమి..

# కాలనీ రోడ్డు ఆక్రమణలపై.. చర్యలు తీసుకోండి..

## నిజాంపేట్ కార్పోరేషన్‌లో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

- బాచుపల్లి సర్వే నెం.345, 406 రేణుకా ఎల్లమ్మ కాలనీలో రోడ్డు కబ్జా..
- సర్వే నెం.486, ప్లాట్ నెం. 114 రేణుక ఎల్లమ్మ కాలనీలో 3 మీటర్ల రోడ్డు కబ్జా..
- రైజ్ హరిజోన్ డెవలపర్స్ అత్యుత్సాహం.. అప్రోచ్ రోడ్డు కోసం అడ్డదారులు..
- 30 ఫీట్లను 40 ఫీట్ల రోడ్డుగా చూపించి హెచ్ఎండిఏ అనుమతులు పొందిన వైనం..
- టిజి-బిపాస్ చట్టాన్ని కాలరాస్తూ.. నిబంధనలకు తిలోదకాలు..
- ఫార్మాలిటీ కోసమే హెచ్ఎండిఏ- మున్సిపల్ "పర్మిషన్‌లు"..



-3 లో

# కిషన్ రెడ్డి ఏం మాట్లాడిన పట్టించుకోరు




**హైదరాబాద్ పెన్ పవర్:** కులగణనకి దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి హీరో లని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ప్రధాని మోడీ నిర్ణయం హర్షణీయమని కానీ క్రెడిట్ మాత్రం రాహుల్ దే అని అన్నారు. కులగణనపై కిషన్రెడ్డి ఏం మాట్లాడినా ప్రజలు పట్టించుకో రన్నారు. గాంధీభవన్ లో ఆయన మా ట్లాడుతూ.. రాహుల్ గాంధీ కి వచ్చిన ఐడియా మోడీ కి ఎందుకు రాలేదని బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు. రాహుల్ గాంధీకి ముందు చూపునకు కుల గణనే నిదర్శనమన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు సమస్త కులాల అందరూ ఈ భారత భూమి బిడ్డలే కదా..? కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోదీ చెప్పాలి. కిషన్ రెడ్డి కి ఇష్టం లేదని వదిలేస్తారా? ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం. ముస్లింలు భారత దేశ పౌరులు కాదా..? కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా 'లాభం లేదు. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.' అని జగ్గారెడ్డి అన్నారు.


# సర్వే నెం.354 ప్రభుత్వ భూమిని.. సందర్శించిన "హైడ్రా"..






## అటు అసైనీలు కాదు..! ఇటు లావణ్య పట్టా దారులు కాదు..!

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లాల్‌సాబ్ గూడా సర్వే నెం.354 ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.. అయినప్పటికీ కొన్నేండ్లుగా ప్రభుత్వ భూమిని దర్జాగా అనుభవిస్తున్న కొందరు ఏ పత్రాలు లేకపోయినా రాజ్యమేలుతున్నారు.. హాస్యాస్పద విషయం ఏమిటంటే సంబంధిత ప్రభుత్వ భూమి అసైనీలకు గానీ.. లావణ్య పట్టా దారులకు గానీ ప్రభుత్వం కేటాయించిన దాఖలాలు లేవు.. కానీ 2008లో రాజీవ్ స్వగృహ సంస్థకు కేటాయించి నట్లు కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ నిర్మాణాలకు, మండలంలోని పలు సర్వే నెంబర్ల ప్రభుత్వ భూములు కేటాయించిన వాటిలో సర్వే నెంబర్ 354 కూడా ఉంది.. మొదటి నుండి రెవెన్యూ రికార్డుల్లో 15-30 ఎకరాలు ప్రభుత్వ భూమిగానే ఉన్నప్పటికీ.. 2001- 2002 సంవత్సరంలో మాత్రం ఓ రెవెన్యూ సిబ్బంది లాలూచితో, పట్టాభూమిగా నమోదు చేసిన విషయాన్ని, గుర్తించిన ఉన్నతాధికారులు వెంటనే సవరించనట్లు సమాచారం..




రాజీవ్ స్వగృహకి కేటాయించిన స్కెచ్ మ్యాప్..

- మొదటి పేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలంలో ప్రభుత్వ భూముల పరిస్థితి "కంచే చేనుమేసిన చందంగా" తయారైంది.. పరిపాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం జిల్లాలు, మండలాల విభజన.. ప్రభుత్వ ఆలోచన సరైనదే అయినప్పటికీ..! విభజన అనంతరం పాలనా వ్యవహారాన్ని అధికారులు ఆచరణలో పెట్టడం విఫలం అయ్యారు.. పరిపాలన మెరుగు పడుతుందని భావించిన ప్రభుత్వానికి..! ఊహించని విధంగా ప్రభుత్వ భూములు కబ్జాదారులకు కట్టబెట్టడం శోచనీయం..! మండలాల విభజన రెవెన్యూ వ్యవస్థకి, మరింత చేతివాటం నేర్పించిందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమో, లేక చేతివాటమో తెలియదు కానీ..! ప్రభుత్వ భూముల పరిరక్షణకై నియమించిన రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం మాత్రం స్పష్టంగా కనిపిస్తుంది.. చెప్పుకోవడానికి "నిర్లక్ష్యం" చిన్న పదమే అయినప్పటికీ దాని పర్యవసానం..! వేలకోట్లు విలువచేసే సర్కారు ఆస్తులని హరిస్తుంది.. ఒక్క మాటలో చెప్పాలంటే..! బికారీలను కూడా కుబేరులను చేసిన ఘనత ప్రభుత్వ భూములదే.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఇలాంటి విలువైన భూములపై దృష్టి సారిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

**క్రైమ్ తక్కువ.. ప్రాఫిట్ ఎక్కువ..! పలుకుబడి ఉంటే చాలు, అసలు క్రైమ్‌కి కూడా అవకాశంలేని సంపాదన అంటే భూ కబ్జాలేనని నిరూపిస్తున్నారు.. అందుకే కింది స్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధికారులు కూడా ఈ భూ కబ్జాలను నియంత్రించలేక పోతున్నారు.. అడుగడుగునా నేతల సిఫార్సులు, ఈ సాకుతో ప్రభుత్వ అధికారులు కూడా కబ్జా వ్యవహారాల్లోనూ అరంగేట్రం చేస్తున్నారు.. మరోవైపు కబ్జాలతో సర్కారు భూములను తమ కుటుంబ సభ్యుల పేర్లమీద రిజిస్ట్రేషన్‌లు చేశారని ఆరోపణలతో..! హైకోర్టు కీలక ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే..! ఈ మధ్యనే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామ శివారు భూధాన్ భూముల కబ్జాలపై హైకోర్టు స్పష్టంగా పేర్కొంది.. సింగిల్ జడ్జి ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన ఐపీఎస్‌లకు చుక్కెదురు అయిన విషయం పాఠకులకు తెలిసిందే..**

## నెం.354 ప్రభుత్వ భూమిని సందర్శించిన హైడ్రా..

గాజులరామారం సర్వే నెంబర్ 354 ప్రభుత్వ భూమిని గురువారం హైడ్రా అధికారులు సందర్శించారు.. సర్వే నెం.354 ప్రభుత్వ భూమి కబ్జాదారులు సమాజంలో పెద్దల ముసుగులో ఉన్నట్లు సమాచారం.. పలుకుబడితో సంబంధిత భూమిలో వెంచర్ నిర్మాణానికి పావులు కదుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. నిత్యం పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు స్పందించక పోవడం విశేషం.. గురువారం హైడ్రా తహశీల్దార్‌తో పాటు, హైడ్రా ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, లాల్‌సాబ్ గూడాలో కబ్జాకు గురైన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.. త్వరలో సర్వే నిర్వహించి చర్యలు తీసుకోబోతున్నట్లు సమాచారం..









# కాలనీ రోడ్డు ఆక్రమణలపై... చర్యలు తీసుకోండి

## నిజాంపేట్ కార్పోరేషన్‌లో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

అధికారుల లాలూచి తనానికి అక్రమార్కులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. హెచ్ఎండిఏ, మున్సిపల్ కార్పోరేషన్‌లు నిర్మాణా అనుమతులు గుడ్డిగా మంజూరు చేస్తున్నారు..! దీనికి తోడు నిర్మాణాలపై పర్యవేక్షణ లేమితో ప్రమాదకర కట్టడాలను చేపడుతున్నారు.. హెచ్ఎండిఏ సైట్ వెరిఫికేషన్ అధికారికి ముడుపులు సమర్పిస్తే చాలు చెరువులు, కట్టుకాలువలు ఉన్నది కూడా చూడరు.. ప్రజలను ప్రమాదంలో పెట్టే విధంగా తప్పుడు పర్మిషన్‌లు ఇస్తున్నారు.. బహుదూర్‌పల్లి ప్రైమార్క్ విషయంలోనూ సిఫార్సులతో తప్పుడు "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" జారీచేసి 95 విల్లాల బాధితులకు వరద ముప్పు తలపెట్టారు.. బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో అప్రోచ్ రోడ్డుని భౌతికంగా పరిశీలించ కుండానే, డాక్యుమెంట్‌లో చూపించిన విధంగా "రైజ్ హారిజోన్ నిర్మాణ సంస్థకి" హెచ్ఎండిఏ అనుమతులు అధికారుల అక్రమార్జనకు నిదర్శనం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 1:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో రోడ్ల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.. నిజాంపేట్ పరిధి బాచుపల్లి గ్రామం సర్వే నెంబర్ 345, 406, 486 రేణుక ఎల్లమ్మ కాలనీలోని రోడ్ల కబ్జాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.. ఆకుల సతీష్ మాట్లాడుతూ, రేణుకా ఎల్లమ్మ లేఅవుట్‌లో కొన్ని 25 ఫీట్లు, మరికొన్ని 30 ఫీట్ల రోడ్లతో వెంచర్ నిర్మాణం చేపట్టారని అన్నారు.. మున్సిపల్ చట్టం టిజి-బిపాస్ ప్రకారం సర్వే నెం. 486లో ప్లాట్ నెం.114లో నిర్మిస్తున్న నిర్మాణ దారుడు ఇన్‌స్టాంట్ అనుమతులు తీసుకుని, 25 ఫీట్ల రోడ్డుని 3 మీటర్లు ఆక్రమించారని ఆరోపించారు.. గతంలో ఆకుల సతీష్ ఫిర్యాదుతో స్పందించిన అధికారులు 3 మీటర్లు ఆక్రమించినట్లు మార్కింగ్ చేసిన అధికారులు, నోటీసులు జారీచేసి నేటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు..కాంగ్రెస్ నేత రోడ్ ఆక్రమణ, అక్రమ నిర్మాణం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగటంపై మున్సిపల్ అధికారుల సహకారమేనని, తక్షణమే రోడ్ ఆక్రమణ కూల్చివేయాలని డిమాండ్ చేశారు..



- బాచుపల్లి సర్వే నెం.345, 406 రేణుకా ఎల్లమ్మ కాలనీలో రోడ్డు కబ్జా..
- సర్వే నెం.486, ప్లాట్ నెం. 114 రేణుక ఎల్లమ్మ కాలనీలో 3 మీటర్ల రోడ్డు కబ్జా..
- రైజ్ హారిజోన్ డెవలపర్స్ అత్యుత్సాహం.. అప్రోచ్ రోడ్డు కోసం అడ్డదారులు..
- 30 ఫీట్లను 40 ఫీట్ల రోడ్డుగా చూపించి హెచ్ఎండిఏ అనుమతులు పొందిన వైనం..
- టిజి-బిపాస్ చట్టాన్ని కాలరాస్తూ.. నిబంధనలకు తిలోదకాలు..
- ఫార్మాలిటీ కోసమే హెచ్ఎండిఏ-మున్సిపల్ "పర్మిషన్‌లు"..




### 30 ఫీట్ల రోడ్డును 40 ఫీట్ల అప్రోచ్ రోడ్డుగా రైజ్ హారిజోన్ డెవెలపర్స్..

బడా నిర్మాణ సంస్థల తప్పులను కప్పిపుచ్చేందుకే ఈ హెచ్ఎండిఏ వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది కాబోలు అనిపించే విధంగా వ్యవహరిస్తున్నారు.. బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో "రైజ్ హారిజోన్ డెవలపర్స్" నిర్వాకంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. కాలనీలో ఉన్నదే 30 ఫీట్ల రోడ్డు హెచ్ఎండిఏ అనుమతులకు అప్రోచ్ రోడ్డుగా 40 ఫీట్లు చూపించి దరఖాస్తు చేసుకున్నారు.. సైట్ వెరిఫికేషన్‌లోనే అధికారులు తిరస్కరించాలి, కానీ నిర్మాణ దారుల మామూళ్ళకి తలొగ్గి తప్పుడు అనుమతులు మంజూరు చేసి రోడ్ల ఆక్రమణలకు కారణం అవుతున్నారు.. హెచ్ఎండిఏ తప్పుడు పర్మిషన్‌ని వెంటనే రద్దుచేసి.. అధికారులను తప్పుదోవ పట్టించినందుకు కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కవితా రెడ్డి,అరుణ్ రావు, పివి శ్రీనివాస్, మాధవరావు, మురళి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

